క్లుప్తంగా

పట్టణ ప్రజలు బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలి



బస్‌పాస్ అందజేస్తున్న డిపో మేనేజర్

నల్లగొండ రూరల్ : పట్టణంలో పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణించేందుకు ఆర్టీసీ అందజేస్తున్న టౌన్ బస్‌పాస్‌లను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక డిపోలో పట్టణంలో ప్రయాణించేందుకు బస్‌పాస్‌లను ఆయన అందజేసి మాట్లాడారు. నెలకు రూ.500 చెల్లించి నల్లగొండ పట్టణ పరిధిలో పల్లెవెలుగు బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్, వెంకటేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రి అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు వేదాసు శ్రీధర్

కేతేపల్లి : మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో గల మోడల్‌స్కూల్‌ను, కొప్పోలు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సమస్యలు, అందుతున్న మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో పాఠశాలల్లో మరుగుదొడ్లు, వంటగదులకు మరమ్మతులు చేయించి, తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కొప్పోలు పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వేదాసు శ్రీధర్, కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బొల్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, గుణగంటి రాజు, ఎడ్ల ప్రవీణ్‌కుమార్, కప్పల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు నోటీసులు అందజేయాలని వినతి



మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చండూరు : మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న రోడ్డు వెడల్పు పనులు 100 ఫీట్లు కచ్చితంగా ఉండే విధంగా చూడాలని, విస్తరణలో మడిగలు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి నిర్ణీత గడువు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, దోటి యాదయ్య, శ్రీను పాల్గొన్నారు.

గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

కనగల్ : మండల పరిధిలోని మార్తినేనిగూడెం గ్రామాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా సందర్శించారు. గ్రామంలో ఉన్న వైకుంఠధామాలు, వన నర్సరీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తుండడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత కార్యదర్శుల ప్రదర్శన, పర్సంటేజీ తదితర వివరాలు సేకరించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట సర్పంచ్ బండమీది రాము, పంచాయతీ కార్యదర్శి చైతన్య తదితరులు ఉన్నారు.

పాఠశాలలో బోనాల వేడుకలు



వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామగిరి (నల్లగొండ) : పట్టణంలోని కృష్ణవేణి స్కూల్‌లో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతురాజు, మహంకాళి అమ్మవారి వేషధారణలో, నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులు బోనాల పండుగలో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాజు, హైస్కూల్, ప్రైమరీ ఇన్‌చార్జ్‌లు మానస, ఎజాజ్, ముధీనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లతో ప్రయాణికుల అవస్థలు

నల్లగొండ రూరల్ : కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన రాష్ట్ర, పంచాయతీ రాజ్ బీటీ రోడ్లు అధ్వానంగా మారాయి. తాత్కాలిక మరమ్మతులతోనైనా గుంతలు పూడ్చకపోవడంతో బీటీ రోడ్లు ఆనవాళ్లు లేకుండా పోయాయి. నల్లగొండ-ముషంపల్లి, ఎర్రబెల్లి-ముషంపల్లి, ధర్మాపురం-ముషంపల్లి, నల్లగొండ-పిట్టంపల్లి, గుండ్లపల్లి-కంచనపల్లి, నల్లగొండ- దేవరకొండ, నల్లగొండ-అప్పాజీపేట, నల్లగొండ-కట్టంగూరు మధ్య రోడ్లు అధ్వానంగా మారాయి. వర్షం వచ్చినప్పుడు గుంతల్లో నీళ్లు నిలుస్తుండడంతో వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు దెబ్బతినడంతోపాటు ప్రయాణికులు అనారోగ్యం పాలవుతున్నారు. పాలకులు స్పందించి రోడ్లను తిరిగి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ముశంపల్లి-ధర్మాపురం రోడ్డు



నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో..



దేవరకొండ రోడ్డులోని లక్ష్మీదేవిగూడెం వద్ద..

కాంగ్రెస్ పాలనలో రైతుల వలసలు

- జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి : కాంగ్రెస్ పాలనలో రైతులు వలసలు వెళ్లేవారని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాల నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతోషంగా 3వ పంటకు సిద్ధమవుతుంటే కళ్లు మండి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు నాణ్యమైన 24గంటల విద్యుత్ అవసరం లేదని అనడంతో ప్రజల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో బయటపడిందన్నారు. రైతాంగానికి 3గంటల విద్యుత్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొందపెట్టాలని, 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చే బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు మేకల రాజిరెడ్డి, చిరుమర్తి యాదయ్య, సర్పంచ్ బాలకృష్ణ, భద్రాచలం, కొత్త నర్సింహ, సత్తిరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 27వ వార్డుకు చెందిన 400మందికి పైగా కాంగ్రెస్ సానుభూతిపరులు మంగళవారం పట్టణంలో విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, నల్లగొండ పట్టణాన్ని సీఎం దత్తత తీసుకొని వందల కోట్లు విడుదల చేసి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, మొబిన్, జనార్దన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి పక్కన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నియోజకవర్గంలో ఉద్యమకారులకు గుర్తింపు లేదు



ఉద్యమకారులను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు లేదని, ఈ సమస్యను రాష్ట్ర అధినాయకత్వం సత్వరమే పరిష్కరించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా తెలంగాణ కోసం 14ఏళ్లు పోరాటం చేసిన ఉద్యమకారులను మంగళవారం పట్టణంలో శాలువాలు, మెమొంటోలతో ఆయన ఘనంగా సత్కరించారు. అదే విధంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14సంవత్సరాలు సుదీర్ఘపోరాటం చేశానని, ఈ సారి నల్లగొండ అసెంబ్లీ టికెట్ ఉద్యమకారులకు కేటాయించాలని అధిష్ఠానాన్ని కోరారు. రాష్ట్ర నాయకత్వం అవకాశం కల్పిస్తే తాను నల్లగొండ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నారబోయిన భిక్షం, బక్కయ్య, ముస్తఫ, పోలె వెంకటాద్రి, సుధాకర్‌రెడ్డి, లతీఫ్, వెంకటాచారి, చంద్రారెడ్డి, ముక్కాముల వెంకన్నయాదవ్, చల్ల కోటేష్‌యాదవ్, దాసరి వెంకన్న, రవి, పరమేష్, విజయ్, మారయ్య, నగేష్, లింగయ్యగౌడ్, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవివేకం

మర్రిగూడ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి 3గంటల విద్యుత్ చాలని చేసిన వ్యాఖ్యలు ఆయన అవివేకమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో వ్యవసాయ రంగానికి 24గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా కావాలనే దురుద్దేశ్యంగా మాట్లాడడం సరికాదని, రైతుల వద్దకు వెళ్లి నిజాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, దామెర బీమనపల్లి ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య, నర్సింహ, వెంకటయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ : పట్టణానికి చెందిన అయ్యప్ప గురుస్వామి బాలరాజు సతీమణి ప్రమీల అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. దీంతో ఆమె వైద్యఖర్చుల నిమిత్తం పట్టణంలోని బీట్‌మార్కెట్‌లోని రామకోటి స్థూప దేవాలయ ఆలయ ట్రస్టు సభ్యులు, భక్తులు, అయ్యప్ప భక్తుల సహకారంతో మొదటి విడతగా ఆమె భర్త బాలరాజుకు రూ.60వేల ఆర్థికసాయం ఆలయ కమిటీ చైర్మన్ బండారు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అర్రూరి సత్యనారాయణ, కోశాధికారి గుడిపాటి సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు యామ దయాకర్, మిట్టపల్లి గోవర్దన్, శివకోటి నెహ్రూ, మేడం విశ్వప్రసాద్, భావనశ్రీనివాస్‌రావు, మనోహర్ అందజేశారు.

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని 15వ వార్డు చర్లపల్లికి చెందిన చేనేత కార్మికుడు గోషిక సత్యనారాయణ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బీజేపీ రాష్ట్ర నాయకుడు, నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగం వర్షిత్‌రెడ్డి సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అతడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట తిరందాసు కనకయ్య, రాపోలు భాస్కర్, రాజు, వెంకటేశ్వర్లు, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ల్యాప్‌టాప్ బహూకరణ

నల్లగొండ టూటౌన్ : పట్టణానికి చెందిన బీజేపీ మీడియా కన్వీనర్ పాలకూరి రవిగౌడ్ కుమారుడికి నాగం ఫౌండేషన్ చైర్మన్ నాగ వర్షిత్‌రెడ్డి ల్యాప్‌ట్యాప్ బహూకరించారు. ఈ సందర్భంగా నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసి ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో కనకయ్య, గడ్డం మహేష్, శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ మృతికి సంతాపం

చిట్యాల : పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పాలశివ తండ్రి గోపాల్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. దీంతో గోపాల్ మృతదేహాన్ని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

పంచాయతీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



మునుగోడు : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

నల్లగొండ టూటౌన్ : గ్రామపంచాయతీల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం 13వ రోజు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం 13రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, పోలే సత్యనారాయణ, జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్, ఇరిగి ఎల్లేష్, రాములు, కంచర్ల జానయ్య, విజయ, నరసింహ, చంద్రయ్య, నాగమణి, రేణుక, అనిల్, కిరణ్, మంజుల, శ్రీనివాస్‌రెడి పాల్గొన్నారు.

మునుగోడు : గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం నెలకు రూ.19,500 వేతనం అందించాలని ఆ సంఘం జేఏసీ జిల్లా కన్వీనర్ చిన్నపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గేటుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు నాంపల్లి చంద్రమౌళి, యాదగిరి, నర్సింహ, అరుణ, శ్రీను, పెంటయ్య, అచ్చమ్మ, లింగస్వామి పాల్గొన్నారు.

నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాల : షెడ్యూల్ కులాలకు వర్తించే రిజర్వేషన్లను, సౌకర్యాలను నాయిబ్రాహ్మణ కులస్తులకు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చికిలంమెట్ల అశోక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నామినేటెడ్ పదవుల్లో, దేవాలయ పాలక మండలి పదవుల్లో నాయిబ్రాహ్మణ కులస్తులకు ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని నాయిబ్రాహ్మణ కులస్తులకు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు అంశల శ్రవణ్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు మునుగోటి లింగయ్య, చికిలంమెట్ల సైదులు, కోశాధికారి జంపాల వెంకన్న, మండల కార్యదర్శి ఇడికుడ రాజు, అమరోజు శ్రీరాములు, గోవర్ధన్, మధుసూదన్, మధన్, వెంకన్న, సత్తయ్య, శేఖర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చికిలంమెట్ల అశోక్

భూమి మార్పిడి పట్టాలను రద్దుచేయాలి

కట్టంగూర్ : ఇళ్ల స్థలాల భూమిని వ్యవసాయ భూమిగా అక్రమంగా మార్చిన పట్టాలను రద్దు చేయాలని కోరుతూ మండలంలోని పిట్టంపల్లి గ్రామస్తులు మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ సుకన్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పిట్టంపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 306, 307, 308లలో గల భూమిని 70సంవత్సరాల క్రితం నాటి పట్టాదారులు గడ్డం జగన్మోహన్‌రావు, గడ్డం దేవేందర్‌రావు, గడ్డం సురేందర్‌రావు నుంచి 2ఎకరాల భూమిని గ్రామస్తులు కొనుగోలు చేసి 40మంది పక్కా ఇళ్లను నిర్మించుకొని నివాసం ఉంటున్నామని తెలిపారు. ధరణి పోర్టల్ వచ్చినప్పటి నుంచి అప్పటి తహసీల్దార్ హుస్సేన్ పాత పట్టేదారులకు హక్కులు కల్పిస్తూ పాస్‌పుస్తకాలు ఇచ్చారని, ఆ పట్టేదారులు ఆలిదాస్ సైదులుతో పాటు ఇతరులకు అమ్ముకున్నారని, దీంతో నివాసం ఉంటున్నవారికి ఇబ్బంది కలిగే పరిస్థితి నెలకొందని తెలిపారు. అధికారులు విచారణ చేపట్టి పురాతనంగా నివాసం ఉంటున్న తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సైదిరెడ్డి, బి.నర్సింహ, వెంకన్న, కె నర్సింహ, కె సైదులు, వెంకన్న, శ్రీశైలం, అంజయ్య ఉన్నారు.

అంజయ్యకు పరామర్శ



అంజయ్యను పరామర్శిస్తున్న మంద కృష్ణమాదిగ

నకిరేకల్ : పట్టణానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకుడు కందికంటి అంజయ్య అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఆయనను ఇంటి వద్ద మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, చెడిపల్లి కాశీరాం, నకిరేకంటి సతీష్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి రైతు భరోసా యాత్ర

కేతేపల్లి : తెలంగాణలోని రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలే ఎజెండాగా కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో నేటి (బుధవారం) నుంచి రైతు భరోసా యాత్ర నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అదిలాబాద్‌లో ప్రారంభం కానున్న యాత్ర ఆగస్టు 2న నిజామాబాద్‌లో ముగుస్తుందని తెలిపారు.

బహుజన కూటమి కన్వీనర్‌గా యాదగిరి

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో బహుజన జాతీయ కూటమి ఉమ్మడి జిల్లా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కూటమి ఉమ్మడి జిల్లా కన్వీనర్‌గా వంటపాక యాదగిరిని ఎన్నుకున్నారు. సమావేశంలో చొల్లేటి ప్రభాకర్, గంజి మురళీధర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

నార్కట్‌పల్లి : మండలంలోని బి వెల్లంల హైస్కూల్ విద్యార్థులు పదోతరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్య ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాల హెచ్‌ఎం ఓరుగంటి శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో చిరుమర్తి ధర్మయ్య, ఉపసర్పంచ్ వెల్లంల గోపాల్‌రెడ్డి, యాదయ్య, రఘుపతి, వెంకన్న, నరేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీను ఉన్నారు.

స్వీపర్లకు కనీస వేతనం ఇవ్వాలి

నల్లగొండ టూటౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని జెడ్పీ కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ స్వీపర్లు చేస్తున్న ధర్నాకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో స్వీపర్లు చాంద్‌పాషా, సోమలింగమ్మ, మణెమ్మ, కృష్ణయ్య, ఎజాజ్ పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలి

చిట్యాల : బ్రాహ్మణులకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో ప్రభుత్వాలు అవకాశాలు కల్పించి ఆదుకోవాలని పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో బ్రాహ్మణ కులస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో మారేపల్లి రవికుమార్, కారంపూడి కృష్ణమాచార్య, ఎల్లాప్రగడ నాగేశ్వరావు, ఉప్పుల రాజేంద్రశర్మ, రామలింగేశ్వరశర్మ, శశిధరశర్మ, సాయి వెంకటశేషు కుమారశర్మ పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

నకిరేకల్ : సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి, నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలుపొందాలని పట్టణంలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయంలో మంగళవారం చిరుమర్తి యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లె విజయ్, రాచకొండ సునీల్, యూత్ సభ్యులు దైద అఖిల్ పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినం



నల్లగొండ టూటౌన్ : కేక్ కట్ చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యేలు



హైదరాబాద్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీచైర్మన్లు

నల్లగొండ టూటౌన్ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, గాదరి కిశోర్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ పంకజ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన గుత్తా, ఎమ్మెల్యేలు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయనను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యే కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రిని కలిసిన మదర్ డెయిరీ చైర్మన్

రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు పట్టణంలో మంగళవారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో డైరెక్టర్లు, సంస్థ ఎండీ బి.కృష్ణ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటిన మంత్రి దంపతులు

మంత్రి జగదీశ్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస ప్రాంగణంలో మంత్రి తన సతీమణి సునీతతో కలిసి మొక్క నాటారు.

నకిరేకల్ : పట్టణంలోని ప్రధాన కూడలిలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని కేక్ కట్ చేశారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

కనగల్ : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండలంలోని ధర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో ఎంపీపీ కరీంపాష ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్ల యాదయ్య, యాదయ్య, నర్సింహ, రాములుగౌడ్ పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నారబోయిన రవి, ఎంపీపీ కర్నాటి స్వామి, బండా పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చండూరు : పట్టణంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వెంకన్న, దశరథ, కౌన్సిలర్లు శేఖర్, వెంకన్న, యాదయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.



మంత్రికి మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

శాలిగౌరారం : మండల కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పారీ అధ్యక్షుడు వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ మురళి, శ్రీనివాసులు, చంద్రమౌళి, వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఆస్పత్రిలో అల్పాహారం పంపిణీ

నల్లగొండ టూటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని గంధంవారిగూడెంలో మంత్రి జన్మదిన వేడుకలు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. అదే విధంగా సూర్యకిరణ్ మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



నార్కట్‌పల్లి : కేక్ కట్ చేసి ఎంపీపీకి తినిపిస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ అపూర్వరావు

అనాథాశ్రమంలో అన్నదానం

నల్లగొండ రూరల్ : మున్సిపాలిటీలోని చారుమతి అనాథాశ్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం టీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



హైదరాబాద్‌లోని తన నివాసంలో మొక్క నాటి నీరు పోస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు